క్లుప్తంగా

విద్యార్థులు గొడవలకు దూరంగా ఉండాలి

గండేపల్లి: విద్యార్థులు వైలెన్స్‌కు దూరంగా ఉండాలని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ చాన్సలర్ ఎం.శ్రీనివాసరెడ్డి సూచించారు. మండలంలోని సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు, పుస్తక ప్రదర్శన, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ఎస్.రమాశ్రీ, గ్రంథాలయ అధికారి కె.అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీఐ నాయకుడు ప్రసాద్‌కు అవార్డు

గండేపల్లి: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ) నాయకుడు పులి ప్రసాద్ మదర్ థెరిసా సోషల్ రిఫార్మర్ అవార్డుకు ఎంపికయ్యారు. పులి ప్రసాద్ సేవలను గుర్తించి ఆయనను అవార్డుకు ఎంపిక చేసినట్టు మాణికరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

ఘనంగా అక్కినేని శతజయంతి వేడుకలు



అచ్యుతాపరం సర్పంచ్ శ్రీనుకు జ్ఞాపిక అందజేస్తున్న మరిడియ్య, మంగారావు తదితరులు

గోకవరం: మండలంలోని అచ్యుతాపురంలో మంగళవారం సినీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సినీ విశ్లేషకుడు అడబాల మరిడియ్య ఆధ్వర్యంలో గ్రామంలోని రామాలయం వద్ద వేడుకలు నిర్వహించారు. తొలుత అక్కినేని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సినీ చరిత్రలో అక్కినేని సాధించిన విజయాలను కొనియాడారు. అనంతరం గ్రామ సర్పంచ్ బత్తుల వెంకటరామకృష్ణ(శ్రీను)ని ఘనంగా సత్కరించి అక్కినేని చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు నాయకుడు పురంశెట్టి మంగారావు, నక్కిరెడ్డి శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



సారా తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్న పోలీసు, ఎక్సైజ్ అధికారులు

జగ్గంపేట: మండలంలోని సారా తయారీ కేంద్రాలపై పోలీసులు, ఎక్సైజ్ అధికారులు మంగళవారం దాడులు (కార్డన్ సెర్చ్) నిర్వహించారు. ఈ దాడుల్లో సారా తయారీకి సిద్ధం చేసిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. మండలంలోని మల్లిశాల, గోవిందపురం గ్రామాల్లో సారా తయారీ కేంద్రాలను గుర్తించి ధ్వంసం చేశారు. కార్యక్రమంలో జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాసరావు, ఎక్సైజ్ సీఐ కేవీవీ దుర్గా అర్జునరావు, జగ్గంపేట ఎస్సై రఘునాథరావు, ఎక్సైజ్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

సారాతో వ్యక్తి అరెస్టు

జగ్గంపేట: మండలంలోని జె.కొత్తూరులో సారా తయారీ కేంద్రాలపై దాడి చేసి సారా తయారు చేస్తున్న వి.దుర్గయ్యను అరెస్టు చేసినట్టు జగ్గంపేట ఎస్సై రఘునాథరావు మంగళవారం తెలిపారు. అతని నుంచి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీకి సిద్ధం చేసిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచగా ఈ నెల 30 వరకూ రిమాండ్ విధించినట్టు ఎస్సై తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమానాలు

జగ్గంపేట: స్థానిక సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పట్టుబడిన ఏడుగురుని పెద్దాపురం కోర్టులో మంగళవారం హాజరు పరచినట్టు జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాసరావు తెలిపారు. వీరిలో ముగ్గురికి న్యాయస్థానం రూ.10 వేల చొప్పున జరిమానా, నలుగురికి జైలు శిక్ష విధించిందన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న ఇద్దరికి రూ.600 చొప్పున జరిమానా విధించినట్లు వివరించారు.

కుక్కుటేశ్వరస్వామికి విశేష పూజలు



పిఠాపురం: పవిత్ర కార్తిక మాసాన్ని పురస్కరించుకుని స్థానిక పాదగయ క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. కార్తిక మాసోత్సవాల్లో భాగంగా పాదగయ పుణ్యక్షేత్రంలో కుక్కుటేశ్వర స్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం పండితులు స్వామి వారికి లక్షపత్రి పూజలు, అభిషేకాలు, మంత్రపుష్పాలు, బిల్వార్చన, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేయగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వ్యాయామం.. వినోదం

- ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతున్న మోడల్ పార్కు
- రాత్రి వేళల్లో విద్యుత్ వెలుగులు
- పిల్లలను ఆకర్షిస్తున్న ఆట వస్తువులు
- కేరింతలు కొడుతున్న చిన్నారులు



తుని పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లో వ్యాయామం చేస్తున్న సందర్శకులు

తుని: ప్రజలకు మానసిక ఉల్లాసం, వ్యాయామం, చిన్నారుల ఆటపాటలకు అవకాశం ఇలా అన్ని రకాల సదుపాయాలు ఒక్కచోట ఉంటే ఆ ఆనందాన్ని మాటల్లో వర్ణించలేం. పని ఒత్తిడి, ఉద్యోగ, వ్యాపార, విద్య తదితర పనులతో అసిపోయిన ప్రజలు సేద తీరేందుకు సరైన పార్కు లేకపోవడంతో గతంలో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం పట్టణంలో అన్నిరకాల వసతులతో పార్కు అందుబాటులోకి రావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక గణపతి నగర్‌లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో రూ.కోటి వ్యయంతో నిర్మించిన పార్కు తుని పట్టణానికి ఐకాన్‌గా నిలిచింది. ఉదయం, సాయంత్రం వేళల్లో సందర్శకులతో కిటకిటలాడుతోంది.

రోజూ వందల సంఖ్యలో జనం

పట్టణంలోని గణపతినగర్ పొట్టిశ్రీరాములు మున్సిపల్ పార్కుకు ప్రతిరోజూ వందల సంఖ్యలో సందర్శకులు వస్తున్నారు. పట్టణంలోని 30 వార్డులు ఉండగా ఎక్కడా కూడా ఇలా అన్నిరకాల సదుపాయాలతో పార్కు లేదు. దశాబ్దాలుగా పాలకులు పట్టణ ప్రజల అవసరాలను గుర్తించలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఎంపీ నిధులు, బీపీఎస్, ఆర్థిక సంఘం, మున్సిపల్ జనరల్ ఫండ్స్ తదితర రూ.కోటి నిధులతో పార్కు నిర్మించారు. ఈ పార్కు ఏర్పాటు చేసిన లాన్ గడ్డి, విద్యుత్ దీపాలు, వ్యాయామ పరికరాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో వాకర్స్ వాకింగ్ చేస్తున్నారు.

పార్కులో ఏర్పాటు చేసిన వస్తువులు

పార్కులో వాకింగ్ ట్రాక్‌తో పాటు ఆడిటోరియం ఏర్పాటు చేశారు. వాకింగ్ చేసిన తర్వాత పిల్లల నుంచి పెద్దల వరకూ విశ్రాంతి తీసుకుంటున్నారు. యువకులు ఫిట్‌నెస్ పెంచుకునేందుకు అధునాతన వ్యాయామ పరికరాలు, షటిల్ కోర్టు, పిల్లలకు ఉయ్యాల, జారుడు బల్లలు తదితర ఆటవస్తువులు ఉన్నాయి. వీటితో చిన్నారులు ఉత్సాహంగా, ఉల్లాసంగా గడుపుతున్నారు. తునితో పాటు పాయకరావుపేట నుంచి సందర్శకులు వస్తున్నారు. కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించిన పాలకవర్గాన్ని ప్రజలు అభినందిస్తున్నారు.



ఆట వస్తువులతో కేరింతలు కొడుతున్న చిన్నారులు



షటిల్ బ్యాడ్మింటన్ ఆడుతున్న యువత

ప్రతిరోజూ పండగే



మా పాలకవర్గ హయాంలో నిర్మించిన మోడల్ పార్కు పట్టణానికి వన్నె తెచ్చింది. ప్రతిరోజూ వందల సంఖ్యలో సందర్శకులు రావడంతో పండుగ వాతావరణం నెలకొంటోంది. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి దాడిశెట్టి రాజా అందించిన సహకారంతో నందనవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం. – ఏలూరి సుధారాణి, మున్సిపల్ చైర్‌పర్సన్, తుని

కుటుంబ సమేతంగా వెళుతున్నాం



గణపతినగర్ పార్కుకు కుటుంబ సమేతంగా వెళుతున్నాం. వాకింగ్ చేయడానికి ట్రాక్ ఎంతో ఉపయోగపడుతోంది. పిల్లల కోసం ఉయ్యాల, జారుడు బల్లలు ఉన్నాయి. పిల్లలతో గంటల తరబడి ఆనందంగా గడుపుతున్నాం. పట్టణంలో ఇటువంటి పార్కులు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఆడవిడుపు లభిస్తుంది.

– నిరంజన్, వ్యాపారి, తుని

కబేళాను తనిఖీ చేసిన జేసీ



వజ్రకూటంలోని కబేళాను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, అధికారులు

శంఖవరం: మండలంలోని వజ్రకూటంలోని కబేళాను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మంగళవారం అధికారులతో కలిసి అస్మికంగా తనిఖీ చేశారు. కబేళాలోని మాంసం నిల్వలు, రికార్డులను పరిశీలించారు. అనంతర శాంపిల్స్ తీసి పరీక్షలకు పంపించారు. జేసీ వెంట పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, ఆర్‌డీఓ శ్రీరమణి, తహసీల్దార్ పోతురాజు తదితరులు ఉన్నారు.

మల్లేపల్లిలో కార్తిక వనసమారాధన

గండేపల్లి: మండలంలోని మల్లేపల్లిలో జాతీయ రహదారి ఆనుకుని ఉన్న అభయాంజనేయస్వామి ఆలయం వద్ద మంగళవారం కార్తిక వనసమారాధన నిర్వహించారు. గ్రామానికి చెందిన గుడుపు వెంకటేశ్వరరావు, వరలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో ఈ వనసమారాధన ఏర్పాటు చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు దార్లంక శ్రీనివాసు, తమ్మనబోయిన జయ, కంచర్ల వెంకటేశులు తెలిపారు. స్థానిక, పరిసర గ్రామాల భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.

పారా లీగల్ వలంటీర్లకు శిక్షణ



పారా లీగల్ వలంటీర్‌కు గుర్తింపు కార్డు అందజేస్తున్న న్యాయమూర్తి కాటం భాను

ప్రత్తిపాడు: పారా లీగల్ వలంటీర్లు సమాజ బాధ్యతను కలిగి ఉండాలని ప్రత్తిపాడు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కాటం భాను అన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో మంగళవారం పారా లీగల్ వలంటీర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కాటం భాను మాట్లాడుతూ పారా లీగల్ వలంటీర్లు తమ విధులను దుర్వినియోగపరచరాదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు లెస్బియన్లు, ట్రాన్స్‌జెండర్లకు సమాజంలో సమాన హోదా కల్పించాలన్నారు. వారిని సమాజంలో వివక్షకు గురుచేయడం నేరమన్నారు. పారా లీగల్ వలంటీర్లకు గుర్తింపు కార్డులను అందజేశారు. అనంతరం స్థానిక సబ్ జైల్‌ను జడ్జి భాను సందర్శించారు. జైలులోని ఖైదీల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐలాజ్ రాష్ట్ర అడ్‌హక్ కమిటీ కన్వీనర్ బుగత శివ, అవసరాల దేవి, ప్యానెల్ అడ్వకేట్లు, లోక్ అదాలత్ బాధ్యురాలు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి



బిళ్లనందూరులో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

కోటనందూరు: వరిలో తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్ సూచించారు. మండలంలోని ఎస్సార్‌పేట, బిళ్లనందూరు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ వరికి ఆశిస్తున్న గులాబి రంగు పురుగు, ఆకులు కిందకు ముడుచుకునే తెగుళ్లు, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతు సేవా కేంద్రాల్లో అపరాల విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం వరి, ఉద్యాన పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈఓ శివకుమారి, వీఏఏ భవానీ పాల్గొన్నారు.

బీమా ప్రీమియం రైతులే చెల్లించుకోవాలి

గండేపల్లి: రబీ పంటల బీమా ప్రీమియాన్ని రైతులే చెల్లించుకోవాలని మండల వ్యవసాయాధికారి సద్గురుమూర్తి సూచించారు. మండలంలోని యర్రంపాలెం, సూరంపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రబీ వరి నాట్లు ఈ నెల 25 నాటికి పూర్తి చేసుకోవాలన్నారు. పంటకు బీమాను రైతులే చేయించుకోవాలన్నారు. ఎకరా వరికి రూ.630, అపరాలు రూ.300, జీడిమామిడి రూ.1500 ప్రీమియం చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ చంద్రమౌళి, వీఏఏ సుమిత్ర, వీహెచ్ఏ సాయికిరణ్, రైతులు పాల్గొన్నారు.

పవర ఆస్పత్రి వద్ద ధర్నా

సామర్లకోట: పవర గ్రామంలోని కార్పొరేట్ ఆస్పత్రి వద్ద ఏలేశ్వరానికి చెందిన రోగి బంధువులు మంగళవారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. నల్లమటి చంటమ్మను వైద్యం నిమిత్తంఈ నెల 11న ఆస్పత్రికి తీసుకురాగా, 14వ తేదీ వరకు పట్టించుకోలేదన్నారు. దీని కారణంగా ఆమె ఆరోగ్యం పూర్తిగా క్షీణించిందని ఆరోపిస్తూ ఆస్పత్రి గేటు వద్ద ఏలేశ్వరానికి చెందిన రోగి బంధువులు ధర్నా నిర్వహించారు. రోగి వైద్యంపై నిర్లక్ష్యం వహించినందుకు రోగికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ప్రజాహక్కుల ర్యాలీని విజయవంతం చేయాలి

ఏలేశ్వరం: బీజేపీ మత రాజకీయాలను వ్యతిరేకంగా డిసెంబర్ 4న విజయవాడలో నిర్వహించే ప్రజాహక్కుల ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ మండలంలో మంగళవారం మోటారు సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. సీపీఐ (ఎంఎల్)లిబరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని భద్రవరం, లింగంపర్తి, ఏలేశ్వరం, యర్రవరం, పెద్దనాపల్లి గ్రామాల మీదుగా ర్యాలీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు బుగతా బంగార్రావు మాట్లాడుతూ ప్రజాహక్కుల ర్యాలీకి ప్రతిఒక్కరూ మద్దతు ప్రకటించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకూ ప్రజలపై కపట ప్రేమ ప్రదర్శించిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పి ఒక్క పింఛన్లకే పరిమితమైందని విమర్శించారు. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యుడు శంకర్, జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు, పార్టీ నాయకులు మానుకొండ లచ్చబాబు, గొడుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బైక్ ర్యాలీ

కిర్లంపూడి: విజయవాడలో డిసెంబర్ 4న నిర్వహించే ప్రజా హక్కుల సభను విజయవంతం చేయాలని కోరుతూ సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కార్యకర్తలు మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. గెద్దనాపల్లి, చిల్లంగి, కిర్లంపూడి, జగపతినగరం గ్రామాల్లో ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు బుగత బంగార్రాజు, పొలిట్ బ్యూరో సభ్యుడు వి. శంకర్, లిబరేషన్ నాయకులు మానుకొండ లచ్చబాబు, ఏగుపాటి అర్జునరావు, తాడి నాగేశ్వరరావు, గొడుదు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



భద్రవరంలో బైక్ ర్యాలీ చేస్తున్న లిబరేషన్ శ్రేణులు

ఆయిల్ పామ్ రైతులకు రాయితీలు

ఏలేశ్వరం: ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు జిల్లా ఉద్యానవన అధికారి ఎస్.మల్లికార్జునరావు తెలిపారు. పట్టణంలో మంగళవారం ఏలేశ్వరం, ప్రత్తిపాడు, కిర్లంపూడి మండలాల రైతు సేవా కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు నాలుగేళ్ల పాటు మొక్కల నిర్వహణకు, అంతర పంటలకు రూ.71 వేలు అందిస్తారన్నారు. జీడి మామిడి రైతులతో క్రాప్ ఇన్సూరెన్స్ కట్టించాలన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్‌కు ఈ నెల 22తో గడువు ముగుస్తుందన్నారు. అనంతరం లింగంపర్తిలోని ఆయిల్ పామ్ తోటలను సందర్శించారు. కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ డివిజనల్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి, మండల ఉద్యాన వన అధికారి శ్రీవల్లీ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఉద్యానవన అధికారి మల్లికార్జునరావు

ఘనంగా మహిళా దినోత్సవం

ఏలేశ్వరం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో మంగళవారం జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ కవికొండల సత్యనారాయణ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థి దశ నుంచే మహిళల్లో చైతన్యం రావాలన్నారు. కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి

కిర్లంపూడి: మండలంలోని గెద్దనాపల్లి గ్రంథాలయంలో మంగళవారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి నిర్వహించారు. గ్రంథాలయాధికారి డి.శంకర్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జయ, ధనలక్ష్మి, బేబీ, గీత తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ప్రత్తిపాడులో...

ప్రత్తిపాడు: దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ కళామందిర్ వద్ద ఇందిరాగాంధీ విగ్రహానికి పీసీసీ సభ్యుడు ధరణాలకోట శ్రీను పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఇందిరాగాంధీ చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో బులిపే ముత్యాలు, ఏనుగుపల్లి రాంబాబు, థామస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

పరిశుభ్రత.. అందరి బాధ్యత

- ఘనంగా వరల్డ్ టాయిలెట్స్ డే
- పారిశుధ్య కార్మికులకు సత్కారం



కోటనందూరులో పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న ఎంపీడీఓ, అధికారులు

కోటనందూరు: పల్లెల్లో పరిశుభ్రతను అందరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీఓ పి.వెంకటనారాయణ సూచించారు. వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా మంగళవారం స్థానిక గ్రామసచివాలయం-2లో ప్రజలు, పారిశుధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలు శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఇళ్లలోని చెత్త, మురుగునీటి నిర్వహణలో నిర్లక్ష్యం పనికి రాదన్నారు. పారిశుధ్య నిర్వహణలో ప్రజలు పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. పల్లెల్లో పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం పారిశుధ్య కార్మికులను శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి ఎస్.జయరాం, పంచాయతీ కార్యదర్శులు మోహన్, భారతి తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వరల్డ్ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా డ్రైనేజీల నిర్వహణ, మరుగుదొడ్ల నిర్వాహణ, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాతి బుజ్జి, హౌసింగ్ ఏఈ రాంబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అప్పలరాజు, ఈఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంతో ఎంతో మేలు

ప్రత్తిపాడు రూరల్: ఆరోగ్యకరమైన జీవన విధానానికి వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం ఎంతో అవసరమని నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ధర్మవరం వైఎస్సార్ కాలనీలో మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బహిరంగ మలవిసర్జనతో ప్రాణాంత వ్యాధులు వస్తాయన్నారు. అనంతరం శానిటేషన్ సిబ్బంది పగడాల లోవరాజు, నిమ్మకాయల సన్యాసిరావు, ఇంజరపు వీర్రాజులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు, గ్రామ సర్పంచ్ సుశీల అబ్బాయి, కార్యదర్శి కామరాజు, గ్రామ పెద్దలు అప్పన్నబాబు, చిన్నా, అప్పలరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేం

కిర్లంపూడి: పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేమని మండల ప్రత్యేక అధికారి వెంకట కృష్ణ అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో మంగళవారం వరల్డ్ టాయిలెట్స్ డే నిర్వహించారు. ఎంపీడీఓ బి.హరికృష్ణ ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. గ్రామాల్లో బహిరంగ మలవిసర్జనను పూర్తిగా రూపుమాపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హైజెనిక్ టాయిలెట్స్ వినియోగంపై వచ్చే నెల 10 వరకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఎన్.సత్యప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎ.అప్పలరాజు, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.



ధర్మవరంలో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న అధికారులు



కిర్లంపూడిలో పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న అధికారులు

104 ఉద్యోగులకు అండగా ఉంటాం



శంఖవరంలో ఎంపీపీ పర్వత రాజబాబు మద్దతు కోరుతున్న 104 ఉద్యోగులు

శంఖవరం: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 104 ఉద్యోగులు చేపట్టిన ఉద్యమానికి అండగా ఉండామని ఎంపీపీ పర్వత రాజబాబు అన్నారు. మండలంలోని శంఖవరంలో ఎంపీపీ రాజబాబును మంగళవారం 104 ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు కోరారు. ఏపీ 104 ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 14 రోజుల పాటు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలిపారు. యూనియన్ నాయకులు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

మండల అధికారుల నంబర్లు

ఏలేశ్వరం:

తహసీల్దార్	– 98499 03921
ఎండీపీఓ కార్యాలయం	– 98493 36599
ఎంఈఓ	– 94942 10420
ఏపీఓ	– 70939 98217
ఏపీఎం	– 73373 16825
ఎస్సై	– 94409 04835
మండల వైద్యాధికారి	– 99662 06287
నగర పంచాయతీ కమిషనర్	– 96520 65430
మండల వ్యవసాయాధికారి	– 83310 56609
ఫారెస్టు రేంజర్	– 94403 28540